చెవిరెడ్డిపై 'పోక్సో' కేసు ?

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే, వైసిపి నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిపై 'పోక్సో' కేసు నమోదైనట్లు సమాచారం. దీనితో పాటు ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదైనట్లు తెలుస్తోంది. తిరుపతి జిల్లా యర్రావారిపాలెం మండలం ఎల్లమంద గ్రామానికి చెందిన దళిత విద్యార్థినిపై అత్యాచారం జరిగినట్లు తప్పుడు ప్రచారం చేశారన్న బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డితో పాటు, మరికొంతమంది వైసిపి నేతలపై కేసు నమోదైనట్లు చర్చ నడుస్తోంది. అయితే దీనిపై పోలీసులు ఎటువంటి ప్రకటన చేయలేదు.

నేడు డిఎస్‌సి సిలబస్ విడుదల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించిన డిఎస్‌సి సిలబస్ బుధవారం విడుదల కానుంది. త్వరలో విడుదల కానున్న మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ నేపథ్యంలో సిలబస్‌ను బుధవారం విడుదల చేస్తున్నామని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వి.విజయరామరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నోటిఫికేషన్ విడుదలయ్యేలోగా ఉపాధ్యాయ ఉద్యోగ అభ్యర్థులు పరీక్షలకు సిద్ధమయ్యేందుకు వీలుకల్పిస్తూ సిలబస్ విడుదల చేస్తున్నామని వెల్లడించారు. apdsc2024.apcfss.in వెబ్‌సైట్‌లో బుధవారం ఉదయం 11 గంటల నుంచి అందుబాటులో ఉంచుతామని, అభ్యర్థులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని పేర్కొన్నారు.

ఫిషింగ్ హార్బర్‌లో దారుణ హత్య

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్‌లో సినిమా తరహాలో ఒక వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. కాలికి బరువైన రాయి కట్టి సముద్రంలో ఆ వ్యక్తిని పడేసి హత్య చేయడం చర్చనీయాంశమైంది. మంగళవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో ఫిషింగ్ హార్బర్ పదో నెంబర్ జెట్టీ వద్ద సముద్రంలో తేలుతూ మృతదేహం కనిపించింది. దీన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వన్‌టౌన్ సిఐ జి.దేవుడుబాబు సంఘటనా స్థలానికి చేరుకొని కుళ్లిపోయిన స్థితిలో ఉన్న మృతదేహాన్ని బయటకు తీయించారు. మృతదేహం కుళ్లిపోయి ఉండటంతో హత్యకు గురైన వ్యక్తి ఎవరనేది గుర్తించడం సాధ్యం కాలేదు. పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్ మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సోషల్ మీడియా ద్వారా

ప్రజలను ప్రగతిశీల భావాల వైపు నడిపించాలి

- కేశవరెడ్డి స్మారక స్టూడియో ప్రారంభంలో వక్తలు

సభలో మాట్లాడుతున్న సుంకర రాజేంద్రప్రసాద్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

సోషల్ మీడియా ప్రజాతంత్ర వేదికగా శక్తివంతంగా మారుతోందని, దీని ద్వారా ప్రజలను ప్రగతిశీల భావాల వైపు నడిపించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. రాజ్యాంగ దినోత్సవం, కేశవరెడ్డి వర్ధంతి సందర్భంగా సోషల్ మీడియా ఫర్ సొసైటీ అధ్వర్యాన విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో మంగళవారం సాయంత్రం కొమ్మారెడ్డి కేశవరెడ్డి స్మారక స్టూడియోను అల్ ఇండియా లాయర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర రాజేంద్రప్రసాద్ మంగళవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. సోషల్ మీడియా ద్వారా సమాచారం వేగంగా వెళ్తోందని తెలిపారు. అయితే, ఇది పురోగమనంగా వెళ్తుందా? తిరోగమనం వైపు వెళ్తుందా? అన్నది చూడాలన్నారు. ఎక్కువగా తిరోగమనం వైపు పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పెద్ద స్థాయిలో అబద్ధాలు, అసత్యాలు ప్రచారంలోకి వెళుతున్నాయని తెలిపారు. శాస్త్రీయ దృక్పథంతో పురోగమనంవైపు సమాచారం వెళ్లే విధంగా చూడాలన్నారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. సోషల్ మీడియా అంటే వివిధ పార్టీల నాయకులు తిట్టుకునే వేదిక కాదని, సమాజం కోసం ఆలోచించే వారికి చక్కని మార్గదర్శకంగా ఉండాలని సూచించారు. రానున్న తరానికి చక్కటి విలువలు బోధించే విధంగా సోషల్ మీడియా వేదికగా ఉండాలని తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన ప్రజాశక్తి సంపాదకులు బి.తులసీదాస్ మాట్లాడుతూ.. ఈ స్టూడియో కేశవరెడ్డి కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో రూపుదిద్దుకుందన్నారు.

రానున్న కాలంలో మరింతగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. సాంకేతికపరంగా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. సోషల్ మీడియా ఫర్ సొసైటీ పర్యవేక్షణలో అభ్యుదయ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా స్టూడియో పని చేస్తుందని తెలిపారు. కేశవరెడ్డి ఉపాధ్యాయుడిగా ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని, ఎన్నో పుస్తకాలను అనువదించారని తెలిపారు. కేశవరెడ్డి అనువాదాలు సామాన్యులకు సైతం అర్థమయ్యే విధంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ, కేశవరెడ్డి కుటుంబ సభ్యులు డి.ఆంజనేయరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఎంబివికె కార్యక్రమాల బాధ్యులు యు. వి.రామరాజు తదితరులు పాల్గొన్నారు.

పోలవరం ప్రాజెక్టు వద్ద చేస్తున్న ప్లాట్‌ఫారం పనులు

పోలవరం ప్రాజెక్టు ప్లాట్‌ఫారం పనులు ప్రారంభం

ప్రజాశక్తి - పోలవరం

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో అతి కీలకమైన డయాఫ్రమ్ వాల్ ప్లాట్‌ఫారం పనులను జలవనరులశాఖ అధికారులు మంగళవారం ప్రారంభించారు. ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌కు నడుమ, పాత డయాఫ్రమ్ వాల్‌కి సమీపంలో నూతన డయాఫ్రమ్ వాల్ నిర్మాణం కోసం ప్లాట్‌ఫారంను నిర్మిస్తున్నట్లు ఇఇ సుధాకర్ తెలిపారు. వచ్చే జనవరిలో డయాఫ్రమ్ వాల్ నిర్మాణం చేపట్టనున్న నేపథ్యంలో ముందస్తుగా ప్లాట్‌ఫాం పనులు ప్రారంభించినట్లు చెప్పారు. ఇప్పటికే ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌ల నడుమ మట్టి, ఇసుక నాణ్యతా పరిశీలన కార్యక్రమాలు చేపట్టామన్నారు. డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి మెటీరియల్‌ను తరలించేందుకు వాహనాల రాకపోకల కోసం ఆ ప్రాంతంలో అంతర్గత రహదారుల నిర్మాణం పూర్తి చేసినట్లు తెలిపారు.

శ్రీవారి హుండీలో చోరీ

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుమల శ్రీవారి ఆలయంలోని హుండీ నుంచి ఓ సందర్శకుడు నగదు చోరీ చేసిన ఘటన ఆలస్యంగా మంగళవారం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన శనివారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో జరిగింది. కొంత డబ్బుల్ని తీసి అక్కడి నుంచి పారిపోగా.. ఈ చోరీ సీన్ మొత్తం హుండీ సమీపంలో ఉన్న సిసి కెమెరాలో రికార్డైంది. ఈ విషయాన్ని శ్రీవారి ఆలయంలో భద్రతా సిబ్బంది గమనించి సిసి ఫుటేజ్ ఆధారంగా యువకుడిని గుర్తించి గాలించారు. శనివారం సాయంత్రం ఆరు గంటల సమయంలో భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. చోరీకి పాల్పడిన యువకుడు తమిళనాడులోని శంకరన్ కోవిల్‌కు చెందిన వేణు లింగంగా గుర్తించారు. అతడి దగ్గర నుంచి రూ. 13,870 డబ్బుల్ని భద్రతా సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత అతడిని టిటిడి విజిలెన్స్ అధికారులు పోలీసులకు అప్పగించారు.

ప్రకృతి వైద్యంపై కోటిమందికి అవగాహన

- ఆయుష్ కమిషనరు డాక్టర్ మంజుల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆయుర్వేద వైద్య ప్రయోజనాలపై రాష్ట్రంలో కోటి మందికి పైగా ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యమని ఆయుష్ కమిషనరు డాక్టర్ మంజుల డి హోస్‌మణి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 26 నుంచి డిసెంబరు 25 వరకు దేశీకా ప్రకృతి పరిరక్షణ అభియాన్ కార్యక్రమాలు జరుగుతాయని ఆమె తెలిపారు. ప్రచార కార్యక్రమంలో ఆయుర్వేద కళాశాలలు, విశ్వవిద్యాలయాల విద్యార్థులు, అధ్యాపకులు, వైద్యాధికారులు, ఆయుర్వేద అభ్యాసకులు ప్రకృతి వైద్యంపై ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పిస్తారని వివరించారు. ఇందుకోసం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఆరోగ్య శిబిరాలు, పాఠశాలలు, కళాశాలలు, కమ్యూనిటీ సెంటర్లలో వర్క్‌షాపులు సెమినార్‌లు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య దేశాలకు దిక్సూచి

- సమాచార శాఖ ఎడి స్వర్ణలత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

భారత రాజ్యాంగం సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, సమానత్వ, సౌభ్రాతృత్వాలకు ప్రతీక అని సమాచార పౌరసంబంధాల శాఖ అదనపు సంచాలకులు ఎల్.స్వర్ణలత అన్నారు. దేశంలో రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా విజయవాడలోని సమాచార శాఖ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో ఉద్యోగులతో ఆమె ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వమానవ సమానత్వాన్ని సహేతుకంగా నిరూపించిన సమతావాది డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని అన్నారు. ప్రపంచంలో అనేక రాజ్యాంగాలకు భారత రాజ్యాంగం దిక్సూచిగా నిలుస్తోందన్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడటంలో రాజ్యాంగందే కీలక పాత్ర అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడి పూర్ణచంద్రరావు, ఎడి భాస్కర నారాయణ, వెంకట్రాజ్ గౌడ్, జివి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణ సేవలు స్ఫూర్తిదాయకం

- డిజిపి ద్వారకా తిరుమలరావు
- చలం, శివశంకర్‌కు సాహిత్య విమర్శ పురస్కారాలు ప్రదానం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్ర ఎక్సైజ్ శాఖలో ఉన్నత అధికారిగా పని చేసిన తన తండ్రి సిహెచ్ లక్ష్మీనారాయణ తమకు విలువలతో కూడిన జీవన విధానాన్ని, క్రమశిక్షణను అందించారని.. తనతోపాటు తన సోదరి, సోదరుడు ఉన్నత స్థానాల్లో ఎదగటానికి వారు అందించిన జీవితపు విలువలు అమూల్యమైనవని, పలువురికి స్ఫూర్తిదాయకమని రాష్ట్ర డిజిపి సిహెచ్ ద్వారకా తిరుమలరావు తెలిపారు. గుంటూరు బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం పద్మావతి కల్యాణ వేదికపై సిహెచ్ లక్ష్మీనారాయణ స్మారక సమితి ద్వారా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పాపినేని శివశంకర్, ప్రముఖ రచయిత, విమర్శకులు జిఎస్.చలంకు సాహిత్య విమర్శ పురస్కారాలను ప్రదానం చేశారు. డిజిపి సోదరి, కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ సుశీలమ్మ మాట్లాడుతూ.. సాహిత్య విమర్శకులను గుర్తించి, గౌరవించడం సామాజిక బాధ్యతగా భావించి గత ఐదేళ్లుగా ప్రముఖులకు తమ తండ్రి పేరున పురస్కారాలు అందజేస్తున్నట్లు తెలిపారు. సభకు ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం అధ్యక్షురాలు డాక్టర్ భవానిదేవి అధ్యక్షత వహించారు. దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు చిట్టిపోతు మస్తానయ్య జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమంలో విశ్రాంత ఎక్సైజ్ కమిషనర్ అహ్మద్ షరీఫ్, డాక్టర్ ఒవి రమణ, డాక్టర్ వివి రామకుమార్, ఎస్ఎం సుబాని, పలువురు రచయితలు, సాహితివేత్తలు, విమర్శకులు పాల్గొన్నారు.

పాపినేని శివశంకర్, చలంను సన్మానిస్తున్న డిజిపి ద్వారకాతిరుమలరావు

అంబేద్కర్ రాజ్యాంగం అమలుకావట్లేదు : అంబటి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలులో లేదని, లోకేష్ రూపొందించిన రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. గుంటూరులోని వైసిపి జిల్లా కార్యాలయంలో జరిగిన రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం అంబటి మీడియాతో మాట్లాడుతూ.. రాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులు, స్వేచ్ఛను కల్పించిందన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు తప్ప పరిపాలనపై దృష్టి పెట్టడంలేదని విమర్శించారు. ప్రజలు త్వరలోనే వారికి తగిన గుణపాఠం చెబుతారన్నారు.

నారా లోకేష్ ఆదేశాల మేరకు పోలీసులు వైసిపి సోషల్ మీడియా కార్యకర్తలను అరెస్టు చేసి అక్రమంగా జైలుకు పంపుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ పూర్తిగా లోకేష్ డైరెక్షన్లో నడుస్తోందని, ఒక్కొక్క వైసిపి సోషల్ మీడియా కార్యకర్తలపై 10, 15 కేసులు బనాయించి భయభ్రాంతులను గురిచేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడకుండా పాలనపై దృష్టి సారించాలని, అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయాలని కోరారు.

అంబేద్కర్ విగ్రహం ధ్వంసం

- ఆగంతకుల దుశ్చర్య • దళిత, ప్రజాసంఘాల నిరసన
- అదే ప్రదేశంలో మరో విగ్రహం ఏర్పాటు

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల (ఏలూరు జిల్లా)

దేశవ్యాప్తంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు జరుపుకుంటుంటే ఏలూరు జిల్లా ద్వారకాతిరుమలలో గుర్తు తెలియని వ్యక్తులు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేశారు. ప్రసిద్ధక్షేత్రమైన ద్వారకాతిరుమలలోని పంచాయతీ పార్క్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని సోమవారం రాత్రి కూల్చివేశారు. దీనిపై స్థానికులు, దళిత, ప్రజాసంఘాల నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భీమడోలు సిఐ ఎంజె.విల్సన్, ద్వారకాతిరుమల ఎస్ఐ టి.సుధీర్ ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

పెద్దసంఖ్యలో పోలీసు బలగాలను మోహరించారు. క్లూస్ టీమ్ ఆధారాలు సేకరించింది. విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని పట్టుకుంటామని, అంతా సంయమనం పాటించాలని సిఐ కోరారు. ఆ విగ్రహం స్థానంలో మరో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అంబ్కేదర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని వెంటనే గుర్తించి కఠిన చర్యలు చేపట్టాలని దళిత సంఘాలు, అంబేద్కర్ సేవా సమితి ఆందోళన నిర్వహించాయి.

టెల్కోలకు బ్యాంక్ గ్యారంటీ నిబంధన రద్దు

- విఐ షేర్ల పరుగు

ముంబయి : టెలికం కంపెనీలు బ్యాంక్ గ్యారంటీలు సమర్పించాల్సిన నిబంధనను ఎత్తివేస్తూ కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. దీంతో టెలికాం కంపెనీలపై ఆర్థికంగా భారం తగ్గనుందని ఆ పరిశ్రమ వర్గాలు తెలిపాయి. 2022కు ముందు నిర్వహించిన వేలంలో స్పెక్ట్రం దక్కించుకున్న టెలికాం కంపెనీలు బ్యాంకు గ్యారెంటీలు సమర్పించాలన్న నిబంధనను కేబినెట్ తొలగించింది. చెల్లించాల్సిన స్పెక్ట్రమ్ చెల్లింపులకు సంబంధించి వొడాఫోన్ ఐడియా వచ్చే 2025 అక్టోబర్ నుంచి 2026 సెప్టెంబర్‌ల మధ్య దాదాపు రూ.24,746 కోట్లు విలువైన బ్యాంకు గ్యారెంటీలను సమర్పించాల్సి ఉంది. తాజా నిర్ణయంతో తీవ్ర ఆర్థిక ఒత్తిడిలో ఉన్న వివిఐకి భారీ ఉపశమనం లభించినట్లయ్యింది. దీంతో మంగళవారం ఇంట్రాడేలో వివిఐ షేర్లు 17 శాతం మేర పెరిగాయి. తుదకు బిఎస్‌ఇలో 7.88 శాతంతో రూ.7.53 వద్ద ముగిసింది. ప్రభుత్వరంగ టెలికాం సంస్థ ఎంటిఎన్ఎల్ షేర్ 2.60 శాతం పెరిగి రూ.48.54 వద్ద ముగిసింది.

మార్కెట్లకు నష్టాలు..

మహారాష్ట్ర ఎన్నికల్లో ఎన్‌డిఎకి మెజారిటీ దక్కడంతో రెండు రోజులు లాభాల్లో సాగిన స్టాక్ మార్కెట్లు మంగళవారం నేల చూపులు చూశాయి. ఉదయం లాభాల్లో మొదలయిన స్టాక్స్.. మధ్యాహ్నం వరకు పెరుగుతూ వచ్చి.. ఆ తర్వాత చివరిలో అమ్మకాలను చవి చూశాయి. తుదకు బిఎస్ఇ సెన్సెక్స్ చివరకు 106 పాయింట్లు పతనమై 80,004కు దిగజారింది.

ఇంటి డాక్యుమెంట్ పోయినది

నేను, శ్రీ మరి సురేష్ కుమార్, తండ్రి. మరి జైహారం, డోర్ నెం.6-68/4, జైహూర్ టీస్టాల్ వెనుక, కొత్తవలస, విజయనగరం జిల్లా. నా స్థలం యొక్క **లింక్ డాక్యుమెంట్ తేది.29.04.1998, దస్తావేజు నెం.0522/1998** గా కొత్తవలస సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్ట్రర్ కాబడిన క్రయ దస్తావేజు **తేది.08.09.2024** న మా ఇంటి నుండి వేరే ఇంటికి షిఫ్ట్ అయినప్పుడు పోయినది. దొరికిన వారు **ఫోన్ : 99660 64848** కు తెలియజేయగలరు.

జిఎంసి జోనల్ కమిషనర్‌పై ఎసిబి దాడులు

- ఒకేసారి ఆరుచోట్ల సోదాలు

ప్రజాశక్తి - మధురవాడ (విశాఖపట్నం)

ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయన్న ఆరోపణల నేపథ్యంలో ఎసిబి అధికారులు విశాఖ జివిఎంసి జోన్ - 2 కమిషనర్ పొందూరు సింహాచలం ఇంటిపై మంగళవారం దాడులు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి రోజంతా ఈ దాడులు జరుగుతూనే ఉన్నాయి. ఆయన ఇళ్లు, కార్యాలయంలో తొలుత సోదాలు జరిపారు. అనంతరం కేసు నమోదు చేశారు. ఎసిబి డిజి అతుల్ సింగ్ ఆదేశాల మేరకు విశాఖ అధికారులు స్థానిక స్పెషల్ జడ్జి అనుమతితో మొత్తం ఆరు ప్రదేశాల్లో సోదాలు చేపట్టారు. మధురవాడ మిధిలాపురి కాలనీలో ఉన్న సింహాచలం ఫ్లాట్‌తో పాటు మధురవాడలోని జోనల్ కార్యాలయం, శ్రీకాకుళం జిల్లాలోని సింహాచలానికి చెందిన ముగ్గురు బంధువుల ఇళ్ల, హైదరాబాద్‌లోని బంధువుల ఇళ్లలోనూ ఈ సోదాలు ఏకకాలంలో సాగాయి. విశాఖలోని మధ్దిలపాలెంలో ఫ్లాట్, నగరంలోని నాలుగు ఇళ్ల స్థలాలు, శ్రీకాకుళంలో 13 ఇళ్ల స్థలాలు, విజయవాడలో ఒక ఇంటి స్థలం, శ్రీకాకుళం జిల్లాలో నాలుగు ఎకరాల వ్యవసాయ భూమి, ఒక మారుతి బ్రిజా కారు, బంగారు ఆభరణాలు ఉన్నట్లు గుర్తించారు. ఇప్పటి వరకూ జరిగిన దర్యాప్తులో రూ.2 కోట్ల విలువైన ఆస్తులు ఆదాయానికి మించి కలిగి ఉన్నట్లు తెలిసింది. సోదాలు ఇంకా కొనసాగుతున్నట్లు అధికారులు ప్రకటించారు. ఎసిబి జెడి ఎం.రజని, అదనపు ఎస్‌పి ఎన్.విష్ణు, డిఎస్‌పి బివిఎస్.నాగేశ్వరరావు, డిఎస్‌పి రమ్య పర్యవేక్షణలో జరిగిన ఈ సోదాల్లో విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, కర్నూలు ప్రాంతాల ఎసిబి అధికారులు పాల్గొన్నారు. త్వరలోనే సింహాచలాన్ని అరెస్టు చేసి కోర్టులో ప్రవేశ పెడతామని దర్యాప్తు అధికారి, విశాఖ ఎసిబి ఇన్‌స్పెక్టర్ వైకె.కిషోర్ కుమార్ తెలిపారు.

జెఎల్ఆర్ నుంచి డిఫెండర్ జర్నీ మూడో ఎడిషన్

న్యూఢిల్లీ : ప్రముఖ లగ్జరీ కార్ల తయారీ కంపెనీ జాగ్వర్ లాండ్ రోవర్ తన డిఫెండర్ జర్నీ మూడో ఎడిషన్‌ను ప్రారంభించినట్లు తెలిపింది. ఇందులో పాల్గొనే క్లయింట్లకు విలాసవంతమైన బస, ఆతిథ్యం అందించబడుతుందని పేర్కొంది. థార్ ఎడారి, జస్స్కార్ వ్యాలీ, ఉమ్లింగ్ లా పాస్, లద్దాఖ్ రీజియన్, స్పిటీ వ్యాలీ, కొంకణ్ రీజియన్ లాంటి కీలక ప్రదేశాల్లో ఈ సారి జర్నీ సాగనుందని ఆ సంస్థ తెలిపింది. తమ తొలి రెండు సీజన్లలో 420 మంది క్లయింట్లు ఉత్సాహంగా పాల్గొన్నారని జెఎల్ఆర్ ఇండియా ఎండి రాజన్ అంబ పేర్కొన్నారు.

మోతిలాల్ ఓస్వాల్ ఎంఎఫ్ నుంచి కొత్త ఫండ్

ముంబయి : మోతిలాల్ ఓస్వాల్ మ్యూచువల్ ఫండ్ కొత్తగా నిఫ్టీ కాపిటల్ మార్కెట్ ఇండెక్స్ ఫండ్‌ను ఆవిష్కరించింది. ఈ ఎన్ఎఫ్ఒ నవంబర్ 26న ప్రారంభమై.. డిసెంబర్ 10తో ముగియనుంది. డిసెంబర్ 20న తిరిగి తెరుచుకోనుంది. మార్కెట్ థీమ్ కింద జాబితా చేయబడిన స్టాక్స్, వృద్ధి సామర్థ్యాన్ని ఈ ఫండ్ అందిస్తుందని ఆ సంస్థ పేర్కొంది.

గ్రావ్టాన్ నుంచి క్వాంటా

- కొత్త ఎలక్ట్రిక్ మోటర్ సైకిల్ విడుదల

ప్రజాశక్తి - హైదరాబాద్

గ్రావ్టాన్ మోటార్స్ దేశంలోనే తొలిసారి టెరైన్ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ 'క్వాంటా'ను విడుదల చేసింది. మంగళవారం హైదరాబాద్‌లో దీనిని ఆ కంపెనీ సిఇఒ పరశురాం పాక ఆవిష్కరించారు. దీని ధరను రూ.1.2 లక్షలుగా నిర్ణయించారు. ఇందులో దేశంలోనే తొలిసారి ఇంటిగ్రేట్ లిథియమ్ మంగనీస్ ఐరన్ ఫాస్ఫెట్ (ఎల్ఎంఎఫ్పి) బ్యాటరీని అమర్చినట్లు పరశురాం తెలిపారు. హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తోన్న తమ సంస్థ ఏడాదికి 30,000 యూనిట్ల తయారీ సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. ఇది తమ ఐదేళ్ల కష్టానికి ఫలితమన్నారు. ఇప్పటి వరకు రూ.40 కోట్లు పెట్టుబడులు పెట్టామని.. వచ్చే ఏడాదిన్నరలో మరో రూ.110 కోట్ల వ్యయం చేయనున్నామన్నారు.

OMKARA ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్

రిజిస్టర్డ ఆఫీసు: 9, ఎం.ఐ.నగర్, 1వ వీధి, కొంగు నగర్ ఎక్టెన్షన్, తిరుపూర్-641607. ఫోన్ నం.04212221144. కార్పొరేట్ ఆఫీసు: కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎన్.సి.కెల్కర్ మార్గ్, ఆర్.జి.గడ్డపి చౌక్, దాదర్ (వెస్ట్), ముంబయి-400028. టెలి: 022-26544000.

(అనుబంధం-4-ఎ) (రూల్ 8(6)కు నియమాలను చూడండి)
(స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం కొరకు బహిరంగ ప్రకటన)
ఇ-వేలం తేదీ: డిసెంబర్ 20, 2024

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సర్వసామాన్యులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు/ హామీదారులు/ తాకట్టుదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తి, సెక్యూర్డ్ క్రెడిటర్ అనగా., **ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్** (ఓఎఆర్‌పిఎల్‌కు) తాకట్టు/చార్జ్‌చేయబడినది, ఏదైతే, ఓంకార పిఎస్-26/2021-22 ట్రస్ట్ యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తూ, దీని సామర్థ్యం మేరకు దీని రిజిస్టర్డ ఆఫీసు: 9, ఎం.ఐ.నగర్, 1వ వీధి, కొంగు నగర్ ఎక్టెన్షన్, తిరుపూర్-641607 & కార్పొరేట్ ఆఫీసు: కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎన్.సి.కెల్కర్ మార్గ్, ఆర్.జి.గడ్డపి చౌక్, దాదర్ (వెస్ట్), ముంబయి-400028 వద్ద కలిగియుండి దీని సిఐఎన్ నం.యు67100టిజ్2014పిటిసి020363 కలిగి ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ("ది సార్ఫేసీ యాక్ట్, 2002") యొక్క సెక్షన్ 3 క్రింద ఒక అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీగా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ)తో రిజిస్టర్డ, కంపెనీల చట్టం, 1956 యొక్క నియమాల క్రింద ఒక ఇన్‌కార్పొరేటెడ్ కంపెనీ. ఇది అసైన్‌మెంట్ అగ్రిమెంట్ తేది 30.09.2021 ఆధారంగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్& ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 5 క్రింద హునావాల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఐహెచ్ఎఫ్ఎల్)/గతంలో మ్యాగ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరుగలది) నుండి దిగువ చూపిన సెక్యూరిటీస్‌తోపాటు రుణగ్రహీతల/ సహ-రుణగ్రహీతల/ తాకట్టుదారుల యొక్క పూర్తి బకాయి యొక్క అన్ని హక్కులు, టైటిల్స్& వడ్డీని సేకరించుటకు అధికారాలు కలిగియున్నారు. తదుపరి, సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అరీక్షత అధికారిచే, సెక్యూర్డ్ అసెట్స్‌ను ఫొతికంగా స్వాధీనంచేసుకున్నారు మరియు దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/ హామీదారులు/ తాకట్టుదారుల నుండి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు క్రింద పేర్కొన్న బకాయిలను రికవరీచేయిట కొరకు, దిగువ పేర్కొన్న తేదీన "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది" మరియు "రీకోర్స్ లేకుండా" ప్రాతిపదికన విక్రయించబడుత